నా సొంతమేమీ కాదు. ఎవ్వరో ఇచ్చారు, దాన్ని నేను వాడి fee కట్టి దానికి ఉపయోగించాను. వాడేదో చదువుకుంటున్నాడు. నాకే ప్రత్యేకం బాగుండి వాడు చదువుకుంటున్నాడు అని అనుకున్నానంటే, అప్పుడు వెంటనే ఉంటుంది నా కర్తృత్వం ఏమీ లేదు అని తెలుస్తూనే ఉంటుంది. It is as simple as that → కాబట్టి కర్తృత్వం ఉందని అనుకున్నప్పుడు ఉన్నట్టు అనిపిస్తుంది. కర్తృత్వం లేదని తెలుసుకున్న వెంటనే లేదని తెలుస్తూనే ఉంటుంది కదండి. కర్తృత్వం ఉన్నవాడు, అంటే నేను కర్తని అని అనుకున్నవాడు ఎప్పుడూ ధర్మ అవుతాడు. ఇంకెప్పుడూ అనర్థ అవుతాడు. Suppose కర్తృత్వానికి అతీతంగా, ఓ మనిషి ఉన్నాడు I lost my Individuality ling back అన్నాడు. "మనకేంటండి పక్షము లేదసలు. వాళ్ళ ఏ పక్షం అయితేనేమి, అదే మన పక్షం" - There is an apparatus here. Individual ఉన్నాడని మనం భ్రమ పడుతున్నారు. ఉన్నది Apparatus & this apparatus it has some potential potential కి తగ్గట్టుగా పని చేస్తుంది. So it is all the play of that Universal power & universal intellegence as it reflects here. There is an apparatus therefore it is functioning.

Eg: Radio receiver నుండి వస్తుంది voice. నేను ఇస్తున్నాను కాబట్టి వస్తున్నాయి అని అంటాము మనం. Is it so? No. ఎందుకంటే It is an apparatus & there are waves around, it is a receiver. The receiver waves ని receive చేస్తుంది కాబట్టి voice వస్తుంది. అలాగే ఇక్కడ lungs ఉన్నాయి. life giving Air చుట్టూ ఉంది, ఈ lungs ఆ air ని receive చేస్తుంది కాబట్టి ఈ దేహంలో ప్రాణం ఉంది, నేను చేస్తున్నాను అనుకుంటా. What are you ఈ lungs చుట్టూ ఉండే Air ని Receive చేసుకోవడంలో ఈ నేను ఉన్నాడా? లేదు మరి అక్కడ నేను లేకపోతే ఇంక ఎక్కడ ఉన్నాడండీ నేను.. ఇంక ఎక్కడైనా ఉంది అంటే అహంకారం అన్నమాట, మనోబుద్ధి ఇక్కడే లేదు.. This is the only process that means anything & that this person has no role to play in it. & He thinks he has a role to play in so many other places. What role he has. therefore there is a physico psychic apparatus & it is like a radio receiver. It receives knowledge from all around, impressions from all around. It receives life from the whole. It receives impressions from the whole. It is in harmony with the whole & it is functioning according to the

OCTOBER 2019

S	M	T	W	T	F	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

Priority Assignment

• you should raise above body consciousness. ఒకళ్ళు emotional
problem లో ఉండి బాధపడుతూ బాధపడుతుంటే చెప్పుకుంటూ, అప్పుడు వెంటనే what
is his platform అంటే, మనోమయం లో ఉన్నాడంటే అంటారు. ఇదంతా వేదాంత
పరిభాష. అలంకారంగా ఏకాగ్రత ఆస, ఏక, అద్వయం, పరబ్రహ్మ, పరమాత్మ that is
his platform, ఏకాగ్రత ఆస ఆ platform లో Individual ఉండడు. ఉదాహరణ
కు. నది సముద్రంలోకి వెళ్ళిన తర్వాత నది. సముద్రంలోకి వెళ్ళాక ఇంక నదీత్వం ఉండదు.
సముద్రం అయిపోతుంది అయితే ఇప్పుడు నేను ఏం చేస్తాను. ఏమీ చేయడు.
తటస్థం. తటస్థం గా ఉంటాడు. ఏ party కి ప్రచారం చేయడు. తటస్థం.
→ కించిదపి చింతయేత్. ఏమి ఆలోచనలు చేస్తాడంటే ఏమీ ఆలోచనలు చేయడు.
ఎందుకంటే ఆలోచన చేస్తే వ్యక్తిగతంగా ప్రతిస్పందిస్తే అది ధర్మమైనా అవుతుంది, అధర్మమైనా
అవుతుంది. వ్యక్తిని సాక్షీభూతంగా దర్శించి దానికి లోనై ప్రవర్తించడు.
లేకపోతే వ్యక్తిని నిష్క్రియ చేస్తాడు. అది నామరూపాత్మకమైనది. మిథ్య అని
తెలుసుకుంటూ ఉంటాడు. వ్యక్తి మిథ్యనని స్పష్టంగా తెలుసుకుంటూ ఉంటాడు
అది మనకి తెలుస్తూ ఉంటుంది

Eg:- పిల్లలు ఆటలాడుకుంటూ ఉంటారు. వాళ్ళు చాలా serious గా
ఆడుతూ ఉంటారు. ఆ Game It means everything for the kids
ఇప్పుడు మీరు చూస్తారు ఆ Game కి. How you look at it? చూస్తూనే
ఉన్నారు. వాళ్ళలో నేను నెగ్గాను, వాడు ఓడాడు. All the details అన్నీ తెలుస్తూనే
ఉంటాయి. But you know it but you also know that it doesnot
mean anything దాన్ని మిథ్య అంటారు. అలాగే ఈ సంసారము. ఇదంతా
నడుస్తూ ఉంటుంది ఇదంతా మిథ్య. It is not real అని వాడు clear గా
తెలుసుకుని ఉంటాడు; ఇప్పుడు వాడు ఏమీ ఆలోచనలు చేస్తున్నట్టు, there is
no thinking. Real thinking ఏమిటి? ఆ thought లో ఏమి వస్తుందో
అది సత్యం అనుకుంటే thinking అవుతుంది గానీ అది సత్యం కాదని తెలిసినప్పు-
-డింది, అది thinking కింద లెక్క కాదు ఎందుకంటే though it is a thought
it doesnot bind him It doesn't Effect him కాబట్టి, It is
virtually no thought. It is thoughtless thought A thought
which is not a thought. కాబట్టి జ్ఞాని కళ్ళు తెరిచి చూస్తూ ఉన్నా
సమాజంలో పరిస్థితి గమనిస్తూ ఉన్నా, గమనించడు. Register అవుతూ ఉన్నా,
సమాజంలో పరిస్థితులు Register అవ్వటం లేదు
గమనించడు. ఉన్నా He remains unaffected by
all those things. అంటే శుద్ధ చైతన్య జ్ఞాన స్వరూపుడు.
ఉంటాడు. ఈ స్థితి జీవన్ముక్తి అంటారు. ఇంకా వివరంగా

Priority   Assignment

OCTOBER 2019

S	M	T	W	T	F	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

చూర్ణము. ఈ అవస్థని
దర్శి సర్వత్ర్యమైన లక్ష్యంగా, శ్రేయస్సు ఈ అనాదే అర్జునుడు, ఆ లక్ష్య(17)
గీతలో ప్రతిపాదించబోతున్నారు ఆ దాన్ని అనుగీతలలో కూడా ఈ శ్లోకం
ద్వారా ప్రతిపాదించినారు.

→ "జ్ఞానం సన్న్యాసలక్షణమ్ | (మహాభారతం, 14-43-25) ఇతి చ |
ఇహ అపి చ అంతే ఉక్తమ్ అర్జునాయ "సర్వ ధర్మాన్ పరిత్యజ్య
మామేకం శరణం వ్రజ (18-66), ఇతి"

→ జ్ఞానము సర్వ కర్మ సన్న్యాసము రూపములో నుండును అని కూడా శ్రీకృష్ణుడు
ఆ సందర్భములో చెప్పెను. ఈ గీతలో కూడా అంతము నందు, సర్వధర్మము
లను విడిచి పెట్టి అద్వయుడనగు నన్ను శరణు పొందుము, అని ఆయన
అర్జునుని కొరకు ఉపదేశించెను.

→ "అభ్యుదయార్థ అపి యః ప్రవృత్తి లక్షణో ధర్మో వర్ణాన్ ఆశ్రమాంశ్చ
ఉద్దిశ్య విహితః, స దేవాది స్థాన ప్రాప్తి హేతుః, అపి సన్ ఈశ్వరార్పణ
బుద్ధ్యా అనుష్ఠీయమానః సత్త్వ శుద్ధయే భవతి ఫలాభిసంధివర్జితః ||"

→ గీతలో రెండు ఉన్నాయి. కర్మ యోగము, జ్ఞాన యోగము. కర్మ, జ్ఞానము
ఇవి రెండూ పరస్పర విరుద్ధమైన విషయాలు ఒకదానికి పొసగదు. పొంతన
కుదరదు. ఉంటే కర్మ ఉంటుంది లేకపోతే జ్ఞానం ఉంటుంది. జ్ఞానం అంటే
ఆత్మ జ్ఞానం. ఆత్మ జ్ఞానం అని అర్థం. ఆత్మ జ్ఞానం అంటే అర్థం ఏమిటి?
ఆత్మ గురించి తెలియుట. ఆత్మ గురించి తెలియుట అంటే ఆత్మ యొక్క స్వరూపము
తెలియుట. ఆత్మ యొక్క స్వరూపంలో ముఖ్యమైనది మాట ఏమిటో తెలుసునా.
ఆత్మ అకర్త. ఆత్మ కర్త కాదు. ఇంక కర్మ ఏముందంట. ఆత్మ కర్త కాదు అంటే ఇంక కర్మ
ఏముందంట. కర్మ కావాలి అంటే ఆత్మ కర్త అవ్వాలి ఈ చర్చ నేను చాలా చేసా.
భగవద్గీతలో చాలా విస్తారంగా మాట్లాడుతారు దీని గురించి. కాబట్టి ఆత్మ జ్ఞానము
జ్ఞాన యోగము అంటే ఇంక కర్మ కుదరదు అని జ్ఞాననిష్ఠ ఉంటుంది అంతే.
కర్మ యోగము అంటే కర్త చేసేదాన్ని కర్మ యోగం అంటారు. కర్త చేసే సాధనకి
కర్మ యోగము అని పేరు. ఒక చోట వ్యక్తి తనను తాను కర్తగా గుర్తించి

Assignment

కర్మ యోగాన్ని అనుష్ఠిస్తాడు Priority మరో చోట వ్యక్తి తనను
కర్తను కాను అని తెలుసుకొని కూర్చుంటాడు. (ఉంటాడు).
ఈ రెండింటికి పొంతన కుదరదు. కర్మ స్థూలము. కర్మేంద్రియాలు
చాలా స్థూలంగా ఉంటాయి. చేయి చూడండి ఎంత స్థూలంగా ఉందో.

SEPTEMBER 2019

M	T	W	T	F	S	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

• స్థూల పదార్థములతో నిర్మించబడుతుంది. ఇదిగో ఇది స్థూల పదార్థం, శరీరం 36
ఇది ఆక ... నుంచి ఇక్కడ పెట్టడం. ఇదే కర్మ. మేము చేసేది కూడా. లౌకిక
కర్మ కాని, వైదిక, కర్మ కాని స్థూల పదార్థ నిర్మాణం తరువాత బహిర్ముఖంగా
ఉంటుంది మీరు బహిర్ముఖులై ఉంటారు మీ కర్మ చేసేటపుడు. కర్మలో బహిర్ముఖత్వం
ఉంటుంది. కర్మ చేసేవాళ్ళ ఎప్పుడూ ఇటువైపు చూడండి. కర్మ బహిర్ముఖంగా ఉంటుంది.

→ ఒకటి బహిర్ముఖం, ఇంకొకటి అంతర్ముఖం. ఒకటి ప్రవృత్తి, ఇంకొకటి నివృత్తి.
ఒకటి Advance, ఇంకొకటి withdrawal. strategic withdrawal not
Blind withdrawal. Two different things

→ మొదటిది పైన చెప్పారు. ఇప్పుడు రెండోది అంటున్నారు. కర్మ యోగం.
కర్మ యోగం అంటే ఏమిటి? కర్మ యోగం అంటూ ఏమీ లేదు. మీరు చేసే కర్మలే.
గీతలో మీరు చేస్తున్న కర్మని కాదు మరో కర్మని చెప్పరు. కర్మని సిద్ధం చేది కాదు
గీత. మీరు చేస్తున్న కర్మలు ఎలా చేయాలో చెప్పేది గీత. గీతకి ధర్మ శాస్త్రానికి
పెద్ద తేడా అది ధర్మ శాస్త్రంలో మీరు చేస్తున్న కర్మని ఆపేసి మరో కర్మని చేయమని
చెపుతారు. Eg:- If you read newspaper in morning - then ధర్మశాస్త్రకారుల
ఏం చెపుతారంటే ఆ time లో Newspaper చదవద్దు. జపం చేయి. అని
చెపుతారు. He substitutes one కర్మ with the other. గీతలో అలా కాదు.

→ ఇంకేదో ఆయన స్పష్టం చేస్తున్నారు. వర్ణాశ్రమాంచ ఉత్కృష్ట విషయాలు. మీరు
జీవితంలో రెండు ఉన్నాయి. one is personal the other is social
you fill a slot in the social life. Which is called వర్ణ. You fill a
slot in the personal life. Which is called ఆశ్రమ. That is the correct
way of looking at it. మీరు social system లో Are you filling
a slot or not? You are filling a slot. What you do? Eg:- You are
a teacher in the university, you are a business man, you
are in the army(or) security agency, You are working in a factory
4 brod slots కింద విభాగం చేశారు. social life లో one of these four
you will fill. ప్రతి వాడు కూడా ఏదో ఒక Duty చేస్తూ ఉంటాడు. ఆ
duty ఈ 4 broad catagories లో ఏదో ఒక దాంట్లో పడుతుంది. That is
one thing. Then Individual (బ్రహ్మచారి వా? గృహస్థుడా? వానప్రస్థుడా?
సన్యాసి వా? very clear సన్యాసి కైను గృహస్థులకి సమాన ధర్మాలు ఉంటాయా
ఉండవు. అందరు మనుషులు ఒకటే కదా అని సన్యాసి గృహస్థు ఒకలా
ఉంటారా? గృహస్థు వండుకు తింటాడు, సన్యాసి భిక్ష చేస్తాడు. కనుక personal
life లో ఒక slot. కాబట్టి నీ కర్తవ్యం ఏమిటి It depends upon
these two factors. ① In which slot of the personal life you are.

OCTOBER 2019

S	M	T	W	T	F	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

② In which slot of the social life you are. ఆ రంగం
కూడా నీ కర్తవ్యాన్ని ప్రతి దశలో నిర్దేశిస్తూ ఉంటాయి. ధర్మశాస్త్రాలు
కూడా నీ కర్తవ్యాన్ని నీకు చెబుతూ ఉంటాయి. "వర్ణాశ్రమాల ఉద్దేశ్యం ఇదే."
ఇప్పుడు ఇది ప్రవృత్తి లక్షణో ధర్మః, ధర్మం ద్వివిధం అన్నారు కదా
ప్రవృత్తి, నివృత్తి: ఇది ప్రవృత్తి రూపమైన ధర్మం. So ఈ ధర్మానికి
ప్రయోజనం ఏమంటే అభ్యుదయార్థః అని. అభ్యుదయము ప్రయోజనము
గా గలది. అభ్యుదయము అంటే ఏమిటో తెలుసునా. అభి, ఉదయ
అంటే మీరు మీ చుట్టుపక్కల ఉండే Environment లో మీరు అభివృద్ధి
ని కోరుతారు అదే అభ్యుదయం అంటే. మీ జీవితంలో మీరు అభివృద్ధిని
కోరుతారు. అప్పటినుంచి ప్రమోషన్ కావాలని ఒకళ్ళ కోరిక. ధనాన్ని సంపాదించా
-లని ఇంకొకళ్ళ కోరిక. ఇల్లు కట్టుకోవాలని మరొకళ్ళ కోరిక. సంతానం
పొందాలని మరొకళ్ళ కోరిక. ఊరులో జనాభా పెరిగిందని ఓ వైపు గోల
పెట్టేవాళ్ళు పెరుగుతూనే ఉంటారు. మాకు సంతానం కావాలని అంటూ ఏ
డిచేవాళ్ళు ఇంకోవైపున ఉంటూనే ఉంటారు. ఇది అభ్యుదయమే. అది అభ్యుదయమే
ఏది అభ్యుదయం వాడిది. లోకంలో అభ్యుదయం కోసం ఇహలోకంలో
కోరుకుంటారు. అభ్యుదయాన్ని కోరి దాని కోసం కష్టపడి పని చేస్తారు
This is what is called secular. So called secular. ఇంక
అభ్యుదయములో ఇంకొక Area ఉంది. అదేమిటంటే పరలోకము. ఈ
లోకం నుంచి వెళ్ళిపోక తప్పదు ఎప్పటికైనా. So It is a huge
philosophy How to handle the death & the fear of death
ముందు దాన్ని Handle చేస్తారు. ముందు fear of death ని Handle చేస్తారు.

08 Sunday • World Literacy Day (UNESCO)

ఆ వరస అలా ఉంటుంది. ముందు fear of death
ని Hande చేస్తే తరువాత death వారి చేతిలోనే Handle అవుతుంది
వేదాంతంలో అదో పెద్ద ప్రక్రియ. దానిని మనం వేదాంతంలో తెలుసుకుని, జాగ్రత్తగా
అర్థం చేసుకొని people handle it. So death is inivitable &
death of what అనేది we will see. కఠోపనిషత్ లోనే వస్తుంది
అసలు. అక్కడే ప్రారంభం. ఈ గీత చూస్తారా ఇది death తో
ప్రారంభం అవుతుంది we are going to see it
→ Death తరువాత పరలోకము. Eg:- మీరు నేను చెప్పలేదా చూడండి

Assignment

Priority

Matter ఉండదు. Law of conservation of Matter
మీకు తెలుసు కదా. Matter పుట్టదు, నశించదు అలాగే
Energy పుట్టదు. నశించదు. అని physics వాళ్ళు
అంటే బాగానే ఉన్నాయి. చైతన్యం పుట్టదు, నశించదు అనే

• మనం నేను చెప్పేది ఇప్పుడు కరెక్ట్‌గా తయారవుతుంది. Matter పుట్టదు,
నశించదు. అలాగే energy. కానీ ఈ Matter ని energy ని తెలుసుకుంటూ
ఉండే చైతన్యం పుట్టదు, నశించదు అంటే ఏమిటి మీ సమస్య నాకు అర్థం
కాదు. what is your problem Is it a belief I don't think so!
Matter పుట్టదు, నశించదు. Is it a belief. No. Matter కి పుట్టుక లేదు
నాశనము లేదు అని తెలుసుకునే చేతనుడు, వాడికి పుట్టుక లేదు, నాశనము లేదు అనేది
వర్తిస్తుందా; వర్తించదా? ఎందుకంటే అసలు వాడు పుట్టుక లేనివాడు, నాశనము
లేనివాడు అయితే గానీ వీనికి పుట్టుక లేదు, నాశనము లేదు అని తెలుసుకోవటం
సంభవం కాదు. which is so obvious understanding కాబట్టి చేతన
పురుషునికి వినాశము లేదు. వినాశము లేకపోతే మరి ఏమవుతుంది? ఒక level
of Existence నుంచి మరో Level of Existence కి పోవాల్సి ఉంటుంది.
Eighter upwards/down words. Up & down అంటే physical up/down
అని కాదు In a sence అధో లోకానికో ఊర్ధ్వ లోకానికో వెళ్ళాలి. అది మన
చేతుల్లో ఉందా దేవుడి చేతుల్లో ఉందా. yes & No. మన చేతుల్లోనూ ఉంది
దేవుడి చేతుల్లోనూ ఉంది. So మన చేతుల్లో ఉన్న పని మనం చేద్దాం. మిగిలింది
దేవుడు చేస్తాడు. ఏమిటి మన చేతుల్లో ఉన్న పని? పుణ్యాన్ని సంపాదించుకోవటం
అది కూడా అభ్యుదయంలోకే వస్తుంది. కనుక ఇహ లోకంలో, అభ్యుదయం,
పరలోకంలో అభ్యుదయం. "కనుక "దేవాది స్థాన ప్రాప్తి హేతుః: అభ్యుదయః
* → కాబట్టి మీరు చేసే కర్మలు - మీ Duty ప్రకారం చేసే కర్మలు - కర్మలంటే గీతలో
* నేను పదే పదే ~~చేసే కర్మలు~~ చెప్పుకున్నాను. గీతలో కర్మ అంటే అది ధర్మమైన కర్మ.
ధర్మము కానీ కర్మకి మీమాంస ఉండదు ఇక్కడ. అయోగ్యమైన కర్మకి మీమాంస
ఉండదు. అయోగ్యమైన కర్మలు ఫలాపేక్షతో చేయాలి, ఫలాపేక్ష లేకుండా
చేయాలా? అసలు ఇటువంటి మీమాంస ఉండదు. వాటి గురించి ఒకటే మాట
ఏమిటి? చేయరాదు. అయిపోయింది. ఆ మాట గీతలో చెప్పరు. ఎందుకని?
అది ధర్మశాస్త్రాలు అంతకు ముందే చెప్పేసారు. పదో తరగతిలో చెప్పే మాట
M.Sc లో చెప్పరు. So కర్మలంటే యోగ్యములైన కర్మలే. కనుక ఈ కర్మలను మీరు
చేసుకొని ఇహలోకంలో అభ్యుదయాన్ని పొందవచ్చు. పరలోకంలో అభ్యుదయాన్ని
పొందవచ్చు. అంటే ఇప్పుడు మీరు సకామంగా చేస్తున్నారు అభ్యుదయ కాములై
చేస్తున్నారు. ఇహలోక అభ్యుదయము, పరలోక అభ్యుదయము. సకామంగా మీరు
కర్మలను చేస్తున్నట్లైతే, మీకు కర్మయోగానికి
సంబంధం ఏమీ లేదు. : కర్మయోగం.
→ ఎందుకని? ఆ సకామ కర్మ మిమ్మల్ని ఈశ్వరుని దగ్గరికి
చేర్చలేవది. దానికి యోగము అనే మాట లేదు నేను మీరు మనది

చేశాను. విషాదము - విషాద యోగము. విషాదానికి విషాద యోగానికి తేడా ఏమిటి? ఏ విషాదము మిమ్మల్ని ఈశ్వరుడితో కలుపుతుందో అది విషాద యోగము. ఈశ్వరుని తోటి కలపని విషాదము విషాదమే.
→ కాబట్టి ఈశ్వరునితో కలిపే విషాదమే విషాద యోగము. అలాగే. కర్మ మీకు ఇహలోక అభ్యుదయము కావాలా? ఇస్తుంది. work చేస్తే ఇస్తుంది మీరందరూ అలా సంపాదించుకున్నారు. పరలోక అభ్యుదయం కావాలా? ఇస్తుంది మీరు యజ్ఞాలు, హోమాలు, దానాలు, ధర్మాలు చేస్తున్నారు. మీకు పరలోక అభ్యుదయం కూడా వస్తుంది. మేము ఈశ్వరున్ని చేరుకోవాలి. Don't Ask for that. You cannot have the cake & eat it too. You cannot have it both ways. మరైతే మాకు ఈ అభ్యుదయం గురించి అంత పెద్ద Importence లేదండి, ఎందుకంటే అభ్యుదయం అలాగ వస్తుంటుంది పోతుంటుంది. ఎలాగ చిన్న పిల్లలకి ఓ chacolate ఇచ్చారనుకోండి వాడు మళ్ళీ chacolate కావాలి అంటాడు. పెద్దవాడు అయిపోయాక ఇంక ఈ chacolates మనకి వద్దు అని settle చేసుకుంటాడు. ఆ రకంగా, ఈ స్వర్గమని ఈ అభ్యుదయం అని ఇవి మనకి వద్దు. వైరాగ్యం chacolates మీద వైరాగ్యం వచ్చేసినట్టుగా, ఈ ప్రాపంచిక సుఖాలు & స్వర్గలోక సుఖాలు, స్వర్గలోక సుఖాలు కూడా ప్రాపంచిక సుఖాలు లాగే ఉంటాయి అవి ఒక పిసరు Better గా ఉంటాయి. అంతే. So అవి ఇవి, ఇవి మనకి వద్దు. We are not Interested in it ఏదో ప్రాప్తముగా వచ్చేవి వస్తాయి. We are not kneen about that అని ఎప్పుడైతే మీరు settle చేసుకున్నారో, అప్పుడు మీరు కర్మని ఈశ్వరార్పణ బుద్ధితో చేయవచ్చు. "ఈశ్వరార్పణ బుద్ధ్యా అనుష్ఠీయ మానః" - అంతదాక ఎలా అనుష్ఠించారు? అభ్యుదయ కామనతో అనుష్ఠించారు. నాకు అభ్యుదయము కావాలి అని అనుష్ఠించారు. ఇప్పుడు ఎలా అనుష్ఠిస్తున్నారు? ఈశ్వరార్పణ బుద్ధితో అనుష్ఠిస్తున్నారు
Eg:- మా కుర్రాడు Emset pass అవ్వాలని అని ముడుపు కడతారు. మా కుర్రాడికి Visa రావాలి అని ముడుపులు కడతారు గాని, మాకు భగవద్గీత చదువుకునే భాగ్యం కలగాలి అని ముడుపు కట్టిన వాళ్ళని చూశాం. వెంకటేశ్వర స్వామికి అలా ఎవరన్నా ముడుపు కడతారా? మాకు సన్యాసం అభ్యాసం చేసుకునే భాగ్యం కలగాలి అని ముడుపు ఎవరైనా కడ్తారా? అలా కట్టుకుంటే వాడు వెంటనే వెళ్ళికి అర్జునుడు అయిపోతాడు.
→ So the point is Eshwararpana బుద్ధ్యా కర్మలు చేయటం. అభ్యుదయము కోసం కర్మ కాదు.

Assignment | Priority

SEPTEMBER 2019

M	T	W	T	F	S	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

• ముడుపు అంటే సకామన - ముడుపులో కామన ఉంటుంది. అందుకోసం నేను ముడుపు ఇస్తాను. ముడుపు అంటే అర్థం ఏమిటంటే? Give, take that is ముడుపు. I give something to you. You do something to me. ముట్టుంది, ముట్టుపడం something like that. It is a shop keeping భక్తి.

* అలా కాకుండా ఈశ్వరార్పణ బుద్ధితో కర్మలు చేయుట. ఈశ్వరార్పణ బుద్ధితో
* కర్మలు చేయుటం అంటే ఏమిటో తెలుసునా? కర్తను నేను కాదు - ప్రకృతే కర్త. ఎందుకంటే కర్మేంద్రియములను నియమించేది ఎవరు? - ప్రకృతే కర్త. కర్మ ఫలాన్ని ఇచ్చేది ఎవరు? ఈశ్వరుడు. కాబట్టి కర్మ Area లోను ఈశ్వరుని యొక్క అనుగ్రహమే. ఫలమును ఇచ్చేది ఈశ్వరుడే. మరి నేనేమిటి? నిమిత్త మాత్రం. దేనికి నిమిత్త మాత్రం? Pickpocketing & etc... కి నిమిత్త మాత్రం అనకూడదు. కర్తవ్య కర్మను చేయడానికి నేను నిమిత్తమాత్రుడ్ని. ఏమిటట నిమిత్త మాత్రం అంటే అర్థం ఏమిటో తెలుసునా, All the circumstances just put me in that slot, where I am expected by the Environce & by all other circumstances to perform this duty That is కర్తవ్య కర్మ అంటే. నేను రాగ ద్వేషాలతో తయారు చేసుకున్న కర్మ కాదది? అంటేటన దానికి భాష ఎలాగ వాడతారంటే కర్తవ్యత్వేన ఉపస్థితం అని అంటారు సంస్కృతంలో భాష్యకారులు అలాగ అంటారు. అది చేయదగిన కర్మ. కర్తవ్య కర్మ రూపంగా నా ముందు నిలిచినది ఆ కర్మ వచ్చి నా ముందు నిలిచింది అది నేను కావాలని తయారు చేసుకున్నది ఏమీ కాదు. దాని ముందు నాకు ఉన్న రాగం వల్ల వచ్చింది కాదు. దాని యెడ నుండు ద్వేషము లేదు. రాగ ద్వేషాలకు అతీతంగా నేను నిలిచి ఉన్నాను. ఇప్పుడు అది నా ముందు నిలబడింది. ఇప్పుడు నేను చేయాల్సినట్టుగా స్పష్టంగా తెలుస్తుంది. చేస్తున్నాను. Rather ఈ Maschine చేస్తుంది & ఫలాన్ని ఈశ్వరార్పణం

→ మనకి మన culture లో ఏ పని చెప్పినా, ఏ పని చేసినా it ends with పరమేశ్వరార్పణ మస్తు. It ends with that. హరిః ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణ మస్తు. Eg: సంధ్యావందనం - గాయత్రీ మంత్రం 108 సార్లు జపం చేసిన తరువాత పరమేశ్వరార్పణ మస్తు. What a glorious culture it is. కానీ మనం ఏం చేస్తామంటే దాని Spirit ని వదిలేసి Letter ని పట్టుకుంటున్నాం. చిలక రామ అన్నట్టుగా శ్రీ పరమేశ్వరార్పణ మస్తు అని అంటాం. అలా మాట అంటున్నాం, దాని యొక్క ఆ భావన మనసులో క్షణం కూడా లేకుండగా, అసలు ఆ భావనకి దూరం అయిపోయి అలా అంటే ఏం లేదు అలాగ చిలక పలికినట్టుగా ఉపయోగం ఉండదు. కాబట్టి నిజంగా అనగలగాలి. పరమేశ్వరార్పణ మస్తు అని అనగలగాలి

OCTOBER 2019

S	M	T	W	T	F	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•

Priority Assignment

అలాగ ఈశ్వరార్పణ బుద్ధితో కర్మని చేస్తే
దానివలన కలిగే ప్రయోజనం you can not even imagine.
సత్యాన్ని శుద్ధమైన భావనతో అంతఃకరణము నిర్మలం అయిపోతుంది. అంతఃకరణ
నిర్మలం అయిపోతుంది. అంటే అంతఃకరణంలో ఉండే ఆ toxicities వల్లనే
ఉంటాయి emotional problems, ఆరువిధ సత్యాన్ని గుర్తించనీకోసం
భావాలతో ను గుర్తించక ఉంటాం. ఇటువంటి మరి అంతఃకరణంలో ఉండే
సమస్యలు ఏవైనా Grievences, unsettled Accounts.
Eg: Accounts Books లో settled అని రాస్తాం. మర్చిపోతాం. if unsettled
అలాగే ఎవరితో మనకి ఏదో ఉన్నాయి. ఆ Account అలా open గా ఉంటుంది
ఎప్పటికో పెట్టినో ఎప్పటికో వెళ్ళాము, మనకి చాలా మరిచిపోవడం చేస్తాం. you have
forgotten it long back. ఎందుకంటే ఆ Account close అయిపోయింది.
కానీ ఏదో పెట్టని వెళ్ళాం, వాళ్ళు పలకరించలేదు. ఆ Account ఇది close అవదు
అది అలాగే ఉంటుంది. ఆ unsettled Accounts అన్నీ మనసులో ఉంటాయి
మన సమస్య ఇంతే. నేను మొత్తం సంసారం అంతా చుట్టి చుట్టి పెడుతుండు
పెట్టేసాను. అయిపోయింది సంసారం ఇంతకంటే సంసారం ఇంకా ఏమీ లేదు. ఇది ఈ
అంతఃకరణ మాలిన్యం ఉన్నది, ఆ toxic itis. ఆ toxic substance లాగా
ఉంటాయి నేను. ఎందుకంటే toxic substance కడుపులోకి వెళితే కడుపు అంతా
చెడిపోయి పోతాయి వాటిని వదిలితే ఉండదు. అలాగే మనసులో ఆ unsettled
account అన్నీ కూడా, వీటికి కష్టములు అనే పేరు. ప్రాపంచిక కష్టాలు.
కొన్ని తీసివేయటానికి వీలు లేకుండా ఉంటాయి. but one has to really
workout on them & come to transe with them. కానీ ఆ
అసంతృప్తి కష్టాలు ఉన్నాయి చూడండి అవి కష్టాలే కావు. వాటిని
పోగొట్టటానికి మీరు ఒప్పుకుంటే ఉపాయము. అదేమిటంటే ఈశ్వర should
come into life ఆ ఈశ్వరుని మీరు జీవితంలోకి తీసుకురావడంగా,
మీరు ఆ Accounts settle చేసుకోవచ్చు. ఆ సత్యాన్ని తెలుసుకోవటానికి
జనులకి మహా కష్టం అయిపోతుంది. పిల్లిమొగ్గలు వేసేస్తారు. కానీ ఆ
సత్యాన్ని పట్టుకోలేకపోతారు. Eg:- ఇప్పుడు మా Neighbor తో మాకు
problem ఉంది అని మరిచిపోయి, నేనంటాను నువ్వు అసలు ఈశ్వరుని నాకు
picture లోకి తీసుకువస్తే, నీకు ఆ Neighbour తో problem లేదు.

Assignment

Priority

Eg:- ఒకరు Election లో ఓడిపోయి ఏడుస్తున్నారు.
ఇంకొకరు, ఇది ఈశ్వరుని దయ అనుగ్రహం ఇలా ఉంది అని
వారి దారిన వారు (ఆనందంగా) ఉన్నారు. What is the difference
b/n the two. ఓడిపోవటం ఇద్దరికీ సమానమే. ఇంకొకరు

SEPTEMBER 2019

M	T	W	T	F	S	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

పూజారి దగ్గరికి వెళ్ళి నమస్కారం చేసి, మనం
అడిగేదా ఆయన అడుగు. Eg:- అన్ని సక్రమంగా పూర్తి అయినట్లు ఒక
Special పూజ ఉంది మా దగ్గర. మీరు నేను ఇది చేసి పెడతాను.
→ ఎలాంటి sentiment పెట్టారో చూడండి. పాపం అలాళ్ళ కొడుతుందా
అంటే. ఎందుకంటే రాబోయే ఏమిటి? బాగ ఉండిపోతుంది చూడండి. నాకు
విఘ్నం ఏదైనా జరుగుతుందన్న భయం ఉంటుంది. అందుకే మనం ఇది
విఘ్నేశ్వరుని పూజిస్తాం. ఆ భయం మామూలుగా un explained గా లోపల
ఉంటుంది ఆయన దాన్ని Articulate చేసి what she can say. I
don't care for all that you don't bother అంటుందా? ఇవ
→ నేను చెప్పేది ఏమిటంటే గీతలోని ఫలాపేక్షరహిత కర్మ చేయి
అనే మాట మీరు వినపడుతుంది మరింక ఎక్కడికి వెళ్ళినా మీకు ఆ మాట
వినపడదు. పైగా ఫలాన్ని ప్రోత్సాహం చేసేలాగా కనపడుతుంది
Eg:- శ్రీ రామ కల్యాణం - Commentary -
→ ఒక ఫలాపేక్షరహిత కర్మ అనే మాట అది అత్యంత ప్రాముఖ్యమైన వచనం
చాలా గంభీరమైన వచనం అది కేవలం గీతాచార్యుడు చెప్పినమాట. ఎక్కడా
వినబడదు ఆ మాట. కాబట్టి ఫలమునందు కృష్ణ లేకుండా ఫలాన్ని
ఆ కృష్ణునికి సమర్పించు, కర్మఫలాన్ని ఆ కృష్ణునికి సమర్పించు మీరు అలా నిష్కామంగా
ఉండిపోవాలి. అప్పుడు ఆ కర్మ, చిన్న కర్మ కానీ, పెద్ద కర్మ కానీ, కర్మ అది
కర్మ యోగము. మీరు దానం చేసింది పావలా అయినా, ఈశ్వరార్పణ మన్న అది
దానం చేస్తే అది కర్మ యోగం. మీరు లక్ష దానం చేసి ఫలకం పెట్టిస్తే,
మీకు పుణ్యం వస్తుంది, స్వర్గానికి వెళతారు. ఆ పుణ్యంలో అప్పుడే 50%

ఈ ఫలకం మీద పేర్లు అయిపోయింది
కీర్తి - పుణ్య ఫలం. సత్య దానం అన్నారు అందుకోసమే కాబట్టి
ఫలాపేక్షరహిత కర్మ. దానం చేసి మళ్ళీ వెనక్కి చూడకుండా
అక్కడి నుంచి వెళ్ళిపోయే comfort, ఆ leisure మీ మనసులో ఉందా.
ఇంక మళ్ళీ నా పేరు చెప్పుకున్నారా లేదా. --- డబ్బు సరిగా ఖర్చు
పెట్టారా లేదా, Account సరిగా ఇచ్చారా లేదా? . అలాంటి practical
thing I don't know. దానం చేసిన వాడు మళ్ళీ అటు తిరిగి
చూడటం అన్నది అసలు, ఎందుకంటే నేను దానం చేశాను అనేది నాలో

Assignment Priority

లో ఇంకా ఆ దృష్టి ఇంకా ఉందంటే, ఇంకా ఆ Residue
అలాగ ఉందన్న మాట. దానం చేసిన వాణ్ణి "నేను" అనే Residue
అలాగ ఉందన్న మాట. ఒక స్వామీజీ చెప్పిన దాతలు ఇలా
దానం చేస్తారు, మళ్ళీ మరిచిపోతారు. ఇక ఇలా Residue పెట్టుకోకూడదు

SEPTEMBER 2019						
M	T	W	T	F	S	S
30	•	•	•	•	•	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

essential qualification. అది correct language అంటే అది ఉంటే చాలు. అది లేకపోతే ఏది ఉన్నా వ్యర్థము. It is the necessary & sufficient qualification. ఆవిధంగా జ్ఞాననిష్ఠకి ఉండాల్సిన ఏమిటంటే అంటే: చిత్త శుద్ధి.

clean & clear mind. clean & clear. clarity is important మనసు clean ఉంటే సరిపోదు clean & clear which is a huge thing this. అదేమంత సామాన్యమైన విషయము కాదు. కాబట్టి అప్పుడు ఏమవుతుంది యోగ్యత వస్తుంది. యోగ్యత వస్తే ఏమవుతుంది, జ్ఞానం వస్తుంది. జ్ఞాననిష్ఠకి యోగ్యత సంపాదిస్తే జ్ఞానం లభిస్తుంది Eg: మంచి ఉద్యోగానికి మం. యోగ్యత లభిస్తే ఏమవుతుంది? యోగ్యత లభిస్తుంది. అట్లే ఇప్పుడు ఈ మధ్యకాలంలో ఉద్యోగాలు రావట్లేదు. అది అనాలి ఎందుకంటే Mcediaker qualifications వాళ్ళకి ఉండటం కాదు అది

→ "తథాచ ఇమమేవ అర్థమ్ అభిసంధాయ వక్ష్యతి -- (బ్రహ్మణ్యాధాయ కర్మాణి (5-10), యోగినః కర్మ కుర్వన్తి సంగం త్యక్త్వాऽऽత్మ శుద్ధయే (5-11), ఇతి॥

→ అట్లే ఈ విషయమునే మనస్సునందుంచుకొని శ్రీకృష్ణుడు ఇట్లు చెప్పబోవుచున్నాడు.-- కర్మలను పరమాత్మయందు సమర్పించి, కర్మయోగులు ఫలము నందలి ~~ఆ~~ ఆసక్తిని విడిచిపెట్టి అంతఃకరణ శుద్ధి కొరకై కర్మను చేయుదురు అని.

→ "ఇత్థం ద్విప్రకారం ధర్మం నిశ్రేయస ప్రయోజనం పరమార్థ తత్త్వం చ వాసుదేవాఖ్యం పరబ్రహ్మ అభిధేయ భూతం విశేషతః అభివ్యంజయత్ విశిష్ట ప్రయోజన సంబంధాభిధేయవత్ గీతాశాస్త్రం।

→ సం ధర్మము రెండు విధములుగా నున్నది. ఒకటి ప్రవృత్తి ధర్మము రెండు నివృత్తి ధర్మము. చిత్ర మేమిటంటే ధర్మం రెండు రకములుగా ఉంది కానీ వాటి ప్రయోజనం రెండు రకాలుగా లేదు. ప్రయోజనం ఒకటే ఫలం కాదు. ఫలం వేరు ప్రయోజనం వేరు. ఫలం ప్రయోజనం ఒకటి కాదు Eg: Government Engineer - Bridge a Engineer చేసే కర్మకి ప్రయోజనం ఏమిటి? సమాజానికి సేవ. ఫలం ఏమిటంటే వాడికొచ్చే జీతం ఫలం.

• చాలా పెద్ద తేడా ఉంది ప్రతీ సందర్భంలోనూ ఫలం పేరు, ప్రయోజనం పేరు. కర్మ చేసారనుకోండి. అది సకామంగా చేస్తే వాంట్లో ప్రయోజనం ఏమి ఉండదు ఫలము ఉంటుంది. కర్మ నిష్కామంగా చేస్తే, నిష్కామ కర్మ, అంటే వ్యాపార కర్మ యోగము అని అంటారు. Emphasis చేయటం కోసం నిష్కామ కర్మ యోగము అనికూడా అంటారు. కర్మ యోగము అంటే చాలు అది నిష్కామ కర్మ. నిష్కామ కర్మ అంటే చాలు అది యోగము. అది ఈశ్వరునితో కలుపుతుంది యోగమే. కానీ దానికి కొంచెం రెండు పదాలు వేసినట్లయితే బలంగా ఉంటుందని నిష్కామ కర్మయోగము అని అంటారు. నిష్కామ కర్మయోగము - ఈశ్వరార్పణ బుద్ధితో కర్మలు చేయటము అని నిష్కామ కర్మయోగము అనేది ధర్మము. అది ప్రవృత్తి ధర్మము. 2వ నివృత్తి ధర్మము అంటే సర్వ సంగ పరిత్యాగము, నివృత్తి ధర్మము - ఆత్మజ్ఞాన నిష్ఠ అని కూడా మనం చెప్పుకున్నాము. 1వ నిష్కామ కర్మ యోగము ద్వారా మనం అనుష్ఠించినట్లయితే దాని ద్వారా మనం అంతఃకరణ శుద్ధి, జ్ఞాన నిష్ఠకి యోగ్యత, జ్ఞానము, మోక్షము. 2వ పరంపరయా, మనం అది కూడా మోక్షము అనే ప్రయోజనము. మోక్షానికే నిశ్శ్రేయసము అని పేరు - ఇంతకంటే శ్రేయస్సు మరొకటి లేదు.

“→ ఈ విధముగా రెండు రకముల ధర్మము, పరబ్రహ్మ గీతాశాస్త్రమునకు విషయములు. పరమ కల్యాణమగు మోక్షమే ఆ రెండు రకముల ధర్మమునకు ప్రయోజనము. పరబ్రహ్మయే పదార్థమైన తత్త్వము (ఆకారములు, ~~[illegible]~~ ఆరోపము లేని సత్య వస్తువు). దానికే వాసుదేవుడు (సర్వ జగత్తునకు అధిష్ఠానమైన చైతన్య స్వరూపము) అని పేరు. ఈ విషయ వస్తువుని గీతాశాస్త్రం విశేష పూర్వకముగా స్పష్టము చేయుచున్నది. ఈ విధముగా ఈ శాస్త్రమునకు విలక్షణమైన (ఉత్కృష్టమైన) విషయ వస్తువు, ప్రయోజనము సిద్ధించినవి. మోక్షము అనే ఫలము సాధ్యము కాగా రెండు రకముల ధర్మము సాధనము అని సాధ్య సాధన రూపమైన సంబంధము కూడా సిద్ధించినది

→ “యతః తదర్థే విజ్ఞాతే సమస్త పురుషార్థసిద్ధిః అతః తద్వివరణే యత్నః క్రియతే మయా॥”

→ అట్టి గీతా శాస్త్రం యొక్క తాత్పర్యం తెలుసుకున్నచో సకల (నాలుగు) పురుషార్థములు సిద్ధించును. కావున దానిని వివరించే ప్రయత్నాన్ని నేను చేస్తున్నాను.

Priority ◀ Assignment ◀

OCTOBER 2019

S	M	T	W	T	F	S
•	•	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	•	•